
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 282 | శుక్రవారం 1 ఆగస్టు 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# మారిన చంద్రబాబు!



- ఆటోలో ప్రయాణించి.. ఔరా అనిపించి
- పింఛన్ల పంపిణీ అనంతరం ఆటోలో ప్రజావేదిక వద్దకు
- మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్
- కడప స్టీల్‌ప్లాంట్ లో 2029 నాటికి ఉత్పత్తి ప్రారంభం
- మహిళను బూతులు తిడితే మందలించాల్సిన జగన్ ఇంకా తిట్టమని ప్రోత్సహిస్తున్నాడు
- జమ్మలమడుగు ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**(అంకుశం, జమ్మలమడుగు, ఆగస్ట్ 1):**

ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లుగానే మారిపోయాడు. ఔరా అనిపించేలా ఆటోలో ప్రయాణించి అందరినీ ఆశ్చర్య పరిచారు. శుక్రవారం కడప జిల్లా జమ్మలమడుగు నియోజవర్గం చెరువు ఊరు గ్రామంలో పింఛన్లు పంపిణీ చేశారు. అక్కడి నుంచి ప్రజావేదిక ఏర్పాటు చేసిన జమ్మలమడుగు వరకు ఆయన వాహనంలో కాకుండా అక్కడి నుంచి జగదీష్ కు చెందిన ఆటోలో ప్రజావేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవర్ లూమ్స్ ఉన్నవారికి 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్ ఉన్నవారికి 200 యూనిట్ల మేర విద్యుత్‌ను ఉచితంగా అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈనెల 7వ తేదీన అంతర్జాతీయ చేనేత దినోత్సవం రోజు నుంచి ఈ పథకం అమల్లోకి రానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రభుత్వం అమలు - మిగతా2లో





## నేతన్నలకుఈ నెల 7 నుంచి ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం

- మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచితం
- ఏటా రూ.125 కోట్ల వ్యయం
- 65 వేల చేనేత కుటుంబాలకు లబ్ధి.. మంత్రి సవిత వెల్లడి

**అంకుశం ప్రతినిధిఅమరావతి ఆగస్టు 1**

సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేనేతలకు గుడ్ న్యూస్ చెప్పింది. నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం కింద మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల అందజేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ పథకం ఈ నెల ఏడో తేదీన జాతీయ చేనేత దినోత్సవం రోజు నుంచి వర్తింపజేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం అమలుతో మరో ఎన్నికల హామీని సీఎం చంద్రబాబు అమలుచేసినట్లయింది. 2019-24 మధ్య అయిదేళ్ల పాటు ఆనాటి ప్రభుత్వ సహాయ నిరాకరణ వల్ల చేనేత కార్మికులు అన్ని విధాలా నష్టపోయారు. ఇదే విషయం గుర్తించిన సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్... చేనేత కార్మికులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, చేనేతలకు లబ్ధి కలిగేలా ఎన్నో నిర్ణయాలు తీసుకున్నారు. నేత్నలకు 365 రోజుల పాటు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో రూ.10 వేల కోట్లతో నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చారు. ఈ పాలసీ ద్వారా 1.51 లక్షల మందికి ఉపాధి కల్పించాలని నిర్ణయించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద 92,724 మంది నేతన్నలకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్ మొత్తం పెంచారు. మొదటి ఏడాది పెన్షన్ల రూపంలోనే రూ.370.89 కోట్లు లబ్ధిదారులకు చెల్లించారు. చేనేతలకు త్రిఫ్ట్ పథకం కింద 2024-25లో రూ.5 కోట్లు, 2025-26లోనూ త్రిఫ్ట్ పథకానికి మరో రూ.5 కోట్లు కేటాయించారు. క్యాష్ క్రెడిట్ కార్డులతో సహకార సంఘాలకు బ్యాంకు రుణాలు అందజేస్తున్నారు. నేటితరం అభిరుచులకు అనుగుణంగా నూతన వస్త్రాల తయారీలో అయిదు జిల్లాల్లో నేతన్నలకు నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. చేనేత వస్త్రాల విక్రయాలకు రాష్ట్రంతో - మిగతా2లో



## గుంటూరు జిల్లా అభివృద్ధిపై కేంద్రమంత్రి పెమ్మసాని స్పెషల్ ఫోకస్

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి గుంటూరు**

గుంటూరు జిల్లా అభివృద్ధిపై కేంద్రమంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇవాళ(శుక్రవారం) పొన్నూరు మండలం మామిళ్ళపల్లిలో రూ.40 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ధూలిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మీడియాతో మాట్లాడారు. రాఘవేంద్రప్రసాద్, కల్యాణి దంపతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం రూ.4 కోట్లు విరాళం ఇవ్వడం అభినందనీయమని ప్రశంసించారు. దాతల విరాళంలోని రూ.40 లక్షలతో బీసీల కమ్యూనిటీ భవన నిర్మానానికి శంకుస్థాపన చేశామని తెలిపారు.



## లిక్కర్ స్కాంలో రోజుకో పిట్ట కథ

- 'కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే ఘోరంగా విఫలమైంది
- ప్రజల తిరస్కరణకు గురైన కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతుంది
- లిక్కర్ స్కాం పేరుతో ప్రజల దృష్టిని మరల్చాలని భావిస్తుంది
- అడ్డగోలుగా కేసులు పెడుతున్నారు.
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విజయవాడ**

ఏపీలో లిక్కర్ స్కాంలో కూటమి నేతలు రోజుకో పిట్ట కథ చెబుతున్నారని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి. ప్రజల దృష్టిని మరల్చడానికి లిక్కర్ స్కాంను తెర మీదకు తెచ్చారని వ్యాఖ్యలు చేశారు. పెద్ద పెద్ద లిక్కర్ బ్రాండ్లు తీసుకువస్తే లిక్కర్ రెవెన్యూ పెరగాలి కదా? అని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. 'కూటమి ప్రభుత్వం - మిగతా3లో

# మారిన చంద్రబాబు!

-మొదటిపేజీ తరువాయి

చేస్తున్న కార్యక్రమాలను వివరించడంతో పాటు పెట్టుబడుల కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తన సింగపూర్ పర్యటన విశేషాలను చెప్పారు. "రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు, రాష్ట్ర బ్రాండ్ పెంచేందుకు సింగపూర్ వెళ్లొచ్చాను. నేను ఎక్కడ ఉన్నా ఒకటో తేదీన పేదల సేవలో పాల్గొనేలా చూసుకుంటున్నాను. అవసరమైతే నా కార్యక్రమాలు వాయిదా వేసుకుంటాను. ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏదో మొక్కుబడిగా కాకుండా ఒక బాధ్యతగా చేస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి రూ.33 వేలకోట్లు వెచ్చిస్తున్నాం. దేశవ్యాప్తంగా పెన్షన్ల కోసం ఇంతపెద్ద మొత్తంలో ఖర్చు చేసేది ఏపీనే. మన రాష్ట్రం తర్వాత తెలంగాణ రూ. 8,170 కోట్లు, కేరళ రూ. 7,295 కోట్లు, హర్యానా రూ.7,194 కోట్లు, వెస్ట్ బెంగాల్, 5,460 కోట్లు, రాజస్థాన్, రూ.5,160 కోట్లు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నారు. 1,08,499 మందికి కొత్తగా వితంతు పెన్షన్లు ఇచ్చేందుకు రూ.43.40 కోట్లు విడుదల చేశాం. రెండు నెలల పాటు పింఛన్లు తీసుకోకపోయినా మూడు నెలలో కలిపి ఒకేసారి ఇస్తున్నాం. ఆస్పత్రుల్లో ఉన్న 14,703 మందికి, వృద్ధాశ్రమాల్లో ఉన్న 20,587 మందికి, ఒక సచివాలయ పరిధి నుంచి మరో సచివాలయ పరిధికి వెళ్లిన 31,496 మందికి, హాస్టళ్లలో ఉంటున్న దివ్యాంగ విద్యార్థులకు 3,683 మందికి ఇస్తున్నాం. ఇవి కాకుండా ఈ నెల నుంచి కొత్తగా 1.09 లక్షల మందికి స్పౌజ్ ఫించన్లు అందిస్తున్నాం. దీనికోసం రూ.520 కోట్లు ఖర్చు పెడుతున్నాం' అని సీఎం వివరించారు. కడప స్టీల్ ప్లాంట్ పనులు మొదలు పెడతామని చెప్పాం. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు జిందాల్ సంస్థ ముందుకొచ్చింది. రూ.4,500 కోట్లతో తొలి దశ, రూ.11,850 కోట్లతో రెండో దశ పనులు చేపడుతుంది. 2029 కల్లా ఉత్పత్తి ప్రారంభిస్తుంది. ఈ ప్రాజెక్టు వస్తే జమ్మలమడుగుతో పాటు పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. గండికోటను పర్యాటకంగా అభివృద్ధి చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాం. సాస్కి పథకం కింద రూ.80 కోట్లతో కేంద్ర పర్యాటకశాఖ పనులు చేపడుతోంది. అందమైన లోయలున్న గండికోటను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతాం. 100 అడుగుల ఎత్తులో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహం ఏర్పాటు చేస్తాం. ఓవైపు గండికోట, మరోవైపు ఒంటిమిట్ట మధ్యలో కడప దుర్గా...ఈ మూడింటిని అనుసంధానం చేస్తే పర్యాటకంగా సీమ అభివృద్ధి చెందుతుంది' అని సీఎం వివరించారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తా మని చెప్పిన మాటను నిలబెట్టుకుంటున్నాం. నాడు హంద్రీనీవా, గాలేరి నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. తెలుగుగంగ ద్వారా సీమకు నీళ్లిచ్చాకే చెన్నైకి వెళతాయని చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్. హంద్రీనీవా పనులు శరవేగంగా పూర్తి చేస్తున్నాం. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందించే ఈ ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాం. హంద్రీనీవా ప్రాజెక్టుకు ఒక్క ఏడాదినే రూ.3,890 కోట్లు ఖర్చు చేశాం. జూలైలోనే మల్యాల ఎత్తిపోతల నుంచి సీమ జిల్లాలకు నీరు విడుదల చేశాం. ఫేజ్ 2 పనులు త్వరలో పూర్తిచేసి కడప జిల్లాలో 37,500 ఎకరాలకు సాగునీరు అందిస్తాం. గండికోట ప్రాజెక్టు ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తి చేశాను.' అని ముఖ్యమంత్రి అన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘరానా మోసగాడు. సొంత పత్రిక, టీవీని అడ్డంపెట్టుకుని తప్పుడు ప్రచారాలతో ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. సాక్షి మీడియాను అనుసరిస్తే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్టే. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడిన మందలించాల్సిందిపోయి...ఇంకా నోటికొచ్చినట్టు మాట్లాడాలని ప్రోత్సహించడాన్ని ఏమనాలి.? పార్టీ అధినేతగా ఉన్న వ్యక్తి తన పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలను క్రమశిక్షణలో ఉంచాలి. వైసీపీ వాళ్లు దుష్ప్రచారం చేస్తుంటారు. ఆనాడు వివేకానందరెడ్డికి గుండెపోటు అని సాక్షిలో వేశారు. తర్వాత గొడ్డలిపోటు అని తేలింది. నా చేతిలో కత్తిపెట్టి నేను చంపించానని రాశారు. బంగారుపాళ్యం పర్యటన దృశ్యాలను నెల్లూరు పర్యటన దృశ్యాలతో కలిపి భారీగా జనం వచ్చినట్లు చూపించారు. జిమ్మిక్కులతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారు. ప్రజలను మభ్య పెట్టి, మోసం చేసి అసౌర్యం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోం' అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

చెప్పినట్టే శనివారం అన్నదాత సుఖీభవ కింద రైతులందరికీ డబ్బు జమ చేస్తాం. కేంద్రం ఇచ్చే రూ.2 వేలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కో రైతుకు రూ.5 వేలు చొప్పున బ్యాంకు ఖాతాలో జమ చేస్తాం. గత ప్రభుత్వం రూ.12,500 ఇస్తామని రూ.7,500 ఇచ్చింది. మన ప్రభుత్వం దాన్ని రూ. 14,000 వేలకు పెంచింది. ఏది రైతు ప్రభుత్వమో, ఏది రైతు వ్యతిరేక ప్రభుత్వమో ప్రజలే నిర్ణయించుకోవాలి. అలాగే 90 శాతం సబ్సీడీతో డ్రిప్ ఇరిగేషన్ ఇస్తే గత ఐదేళ్లలో దాన్ని నిలిపేశారు. ఈనెల 15వ తేదీ నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం' అని సీఎం ప్రకటించారు.

# జనాలు మీ తోకలు కట్ చేయకుండా చూసుకోండి

-మొదటిపేజీ తరువాయి

జగన్ కట్టడి కోసం పనిచేస్తున్నారని అన్నారు. చిట్టినాయుడు దెబ్బకు చంద్రబాబు బుర్ర కూడా పోయిందని ఎద్దేవా చేశారు. జగన్ వస్తే విపరీతంగా జనం వస్తున్నారని మీరే ప్రచారం చేస్తున్నారు.. లా అండ్ ఆర్డర్ చూసుకోవాల్సిన హోంమంత్రి వంగలపూడి అనిత ఆ పని మాత్రం చేయడం లేదని అన్నారు. జగన్ విషయాలు మాట్లాడటం, ఆయన్ను తిట్టడం మాత్రమే చేస్తుందని మండిపడ్డారు. వంగలపూడి అనిత జగన్‌ను తిట్టడమే పనిగా పెట్టుకుందని అంబటి రాంబాబు అన్నారు. జగన్‌ను తిడితేనే మంత్రి పదవి ఉంటుందని ఆమె భావిస్తున్నారని విమర్శించారు. తల్లి, చెల్లె వాటాల గురించి హోంమంత్రి చెబుతుందని.. మీ కుటుంబాల గురించి మాకు తెలియదా అని సంచలన వ్యాఖ్యలు చేశారు. చెక్స్ కేసులో మీరు కోర్టులకు వెళ్లలేదా అని నిలదీశారు.

వైసీపీ హయాంలో మంత్రివర్గంలో పనిచేసిన వారిని జైలుకు పంపుతున్నారని అంబటి రాంబాబు అన్నారు. అయితే ఏమవుతుంది.. రేపు మేం అధికారంలోకి వచ్చాక మావాళ్లు కూడా ఇదే చేయమంటారు కదా అని వ్యాఖ్యానించారు. తప్పుడు కేసులు పెడుతూ చంద్రబాబు మోచేతి నీళ్లు తాగే కొందరు ఐపీఎస్ అధికారులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. మీరేమీ అతీతులు కాదని.. రాజకీయంగా మమ్మల్ని అణగదొక్కాలని చూస్తే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. నిబంధనల ప్రకారం పనిచేయాలని సూచించారు.

నారా లోకేశ్ ఇప్పుడు హైక్యాష్‌గా మారిపోయారని అంబటి రాంబాబు విమర్శించారు. అధికారం మూణ్నాళ్ల ముచ్చట అని గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఒక మహిళను ఇష్టానుసారంగా మాట్లాడారని కేసులుపెట్టారు కదా.. మళ్లీ ఆయనపై ఎందుకు దాడి చేస్తున్నారని ప్రశ్నించారు. మా నాయకుడిని మేం పరామర్శిస్తే తప్పేంటని నిలదీశారు. వాళ్లు నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులే తప్ప నేరస్తులు కాదని స్పష్టం చేశారు. ఆ లెక్కకు వస్తే చంద్రబాబు కూడా జైల్లో ఉన్నారు.. చిట్టినాయుడు పిట్ట కథలు గతంలో పర్యటనల సందర్భంగా చాలానే విన్నామని ఎద్దేవా చేశారు. జగన్ పర్యటనల సమయంలో జనం వచ్చిన విజువల్స్ చూపించాల్సిన అవసరం లేదని అంబటి రాంబాబు స్పష్టం చేశారు. విజువల్స్ మార్ఫింగ్ చేయాల్సిన దుస్థితి తమకు పట్టలేదని అన్నారు. జనం రాకపోతే అసలు లాఠీచార్జ్ ఎందుకు చేశారో హోం మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వాళ్లు ఎంత కట్టడి చేస్తే అంత జనం వస్తున్నారని తెలిపారు. చంద్రబాబు మా తోకలు కట్ చేయడం కాదు.. మా తోకలు జనం కట్ చేశారు.. మీ తోకలు కట్ చేయకుండా చూసుకోండి అని సెటైర్లు. మీరు ఎన్ని ప్రయత్నాలు చేసినా జగన్ మీద ఎన్ని మాటలు చెప్పినా జనాలు నమ్మరని స్పష్టం చేశారు.

# కమలం వైపు ..వైసీపీ నేతలు

**విజయవాడ :** రాజకీయం చేయగలం. లేకుంటే చాలా కష్టం. అయితే అధికారంలో ఉన్నప్పుడు చాలా బ్యాలెన్స్ గా వెళ్లాలి. లేకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు పట్టిన గతే పడుతుంది. అధికారం ఉన్నప్పుడు కన్ను మిన్ను కానరాకుండా.. ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంటారు. తీరా అధికారం కోల్పోయాక రాజకీయ ప్రత్యర్థులకు టార్గెట్ అవుతారు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జరుగుతోంది అదే. అధినేత జగన్మోహన్ రెడ్డి మనమే అధికారంలోకి వస్తాం.. అందరి పని తేల్చుదాం అంటూ చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. గ్రౌండ్ రియాలిటీ షోలో తాజా మాజీలు ఉన్నారు. తాము చేసిన తప్పులు వారికి తెలుసు. అందుకే చట్టం తమ ఇంటి వరకు వస్తుందని ఎక్కువమంది భయపడుతున్నారు. సేఫ్ జోన్ లోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు రెడ్ బుక్ వెంటాడుతోంది. ఎంతలా అంటే అదే బుక్ పై విమర్శలు చేస్తున్న వారు సైతం భయపడే అంత. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి లాంటివారికే దిక్కులేదు. మన పరిస్థితి ఏంటన్న వారు ఉన్నారు. అనవసరంగా అప్పట్లో దూకుడుగా వ్యవహరించి ఇబ్బందులు తెచ్చుకున్నామన్నవారు ఉన్నారు. వాస్తవానికి లోకేష్ రెడ్డి బుక్ ను చాలా తేలిగ్గా తీసుకున్నారు. కానీ ఇప్పుడిప్పుడే ఒక్కొక్కరికి సీన్ అర్థం అవుతోంది. అప్పట్లో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ధీటుగా సమాధానం చెప్పేందుకు.. కార్యకర్తలకు భరోసా ఇచ్చేందుకు లోకేష్ రెడ్ బుక్ రాస్తున్నట్లు ప్రకటించారు. అయితే అప్పట్లో లోకేష్ సైతం బాధితులే. ఒక మాజీ ముఖ్యమంత్రి కుమారుడిగా, మాజీ మంత్రిగా పాదయాత్ర చేస్తుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లరి మూకలు ఆయననే ఇబ్బంది పెట్టాలంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అప్పుడే రెడ్ బుక్ రాసుకున్నారు లోకేష్. ఆ పుస్తకం పని ప్రారంభం కావడంతో తమ వరకు వస్తుందని ఎక్కువమంది నేతలు భయపడిపోతున్నారుప్రస్తుతం ఈ కేసుల



నుంచి తప్పించుకోవాలంటే కూటమి పార్టీల్లో చేరడం ఉత్తమమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఒక నిర్ణయానికి వస్తున్నారు. ఇందులో తాజా మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా ఉన్నారు. అవసరం వరకు జనసేనతో పాటు టిడిపి వైసిపి నేతలను ఆకర్షించింది. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మిగిలిపోయిన నేతలంతా ఒకప్పటి దూకుడు నేతలే. వారికి తెలుగుదేశంతో పాటు జనసేనలో ఆప్షన్ లేదు. తమ ముందు కనిపిస్తోంది భారతీయ జనతా పార్టీ. పైగా ఏపీలో బలహీనంగా ఉంది. పార్టీలోకి వస్తామంటే వద్దనడం లేదు. అందుకే మూకుమ్మడిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు బిజెపిలో చేరేందుకు రెడీ అయిపోతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కేసులు తప్పవని భావిస్తున్న నేతలంతా బిజెపిలోకి క్యూ కడుతున్నట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీలో ఉన్న తమ పాత స్నేహితుల ద్వారా ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోందిప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. జగన్ చుట్టూ ఉన్న నేతలతో పాటు అప్పటి అధికారులు, సలహాదారులంతా జైలుకు వెళ్లారు. మరికొందరు వెళ్లేందుకు సిద్ధపడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఓ 16 మంది పెద్ద తలకాయలు బిజెపిలోకి( వెళు ్నన్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం వారంతా సేఫ్ జోన్ వెతుక్కుంటూ బిజెపిలోకి వెళ్తున్నారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇది పెద్ద ఎదురుదెబ్బ. ఆ పార్టీ శ్రేణులు సైతం ఆత్మస్థైర్యాన్ని కోల్పోయే అవకాశం ఉంది. అందుకే బిజెపిలోకి వైసిపి నేతల చేరికకు చంద్రబాబు సైతం ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. మొత్తానికి అయితే ఏపీలో ఒకేసారి రాజకీయ ప్రకంపన రేగే అవకాశం కనిపిస్తోంది.

## నేతన్నలకుఈ నెల 7 నుంచి ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం

-మొదటిపేజీ తరువాయి

పాటు దేశంలోని ఏడు నగరాల్లో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేశారు. ఆప్కో నేతృత్వంలో ఈ కామర్స్ ద్వారా నేరుగా వినియోగదారుల ఇళ్ల వద్దకే చేనేత వస్త్రాలను డెలివరీ చేస్తున్నారు. జాతీయ హ్యాండ్‌లూమ్ అభివృద్ధి ప్రోగ్రామ్ కింద 2024-25లో 10 క్లస్టర్లు ఏర్పాటు చేశారు. వీవర్స్ ముద్రా స్కీమ్ ద్వారా చేనేతలకు రుణాలు అందజేశారు. ముడి పదార్థాల సరఫరా పథకం నూలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తున్నారు. విశాఖపట్నంలో రూ.172 కోట్లు యూనిటీ మాల్ నిర్మిస్తున్నారు. రాయదుర్గం, హిందూపురం, బ్రాండెక్స్లో టెక్స్ టైల్స్ పార్కుల అభివృద్ధితో పాటు ఎమ్మిగనూరు టెక్స్ టైల్స్ పార్క్ కూడా నిర్మించబోతున్నారు. చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడానికి టాటా తనేరియా, ఆద్యం బిర్లా గ్రూప్, తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్ తోనూ ఒప్పందం చేసుకున్నారు. స్వయం సహాయక సంఘాల్లో ఉన్న చేనేత మహిళలకు రూ.10 వేలు విలువ చేసే నూలును అందజేస్తున్నారు. మంత్రి నారా లోకేశ్ స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా వీవర్ శాలల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.

ఏటా రూ.125 కోట్ల వ్యయం...

చేనేతల ఆర్థిక వృద్ధికి మరో కీలక పథకం ఉచిత విద్యుత్ పథకానికి సీఎం చంద్రబాబునాయుడు పచ్చజెండా ఊపారు. రాష్ట్రంలో మగ్గాల మీద 50 వేల నేతన్నలు, మర మగ్గాలపై 11,500ల మంది ఆదారపడి జీవిస్తున్నారు. వారందరికీ ఉచిత విద్యుత్ పథకం వర్తింపజేసేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500ల ఉచితంగా అందజేయనున్నారు. ఇందుకోసం ప్రభుత్వంపై ఏటా రూ.125 కోట్ల మేర భారం పడనుంది.

నేతన్నలకు జాతీయ చేనేత దినోత్సవ గిఫ్ట్

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు కూటమి ప్రభుత్వం గిఫ్ట్ అందజేసింది. ఉచిత విద్యుత్ పథకం అమలు తీరుతెన్నులపై పెన్షష్ల పండగ నిమిత్తం కడప పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబుతో రాష్ట్ర చేనేత, జౌళి శాఖామంత్రి సవిత చర్చించారు. ఈ నెల ఏడో తేదీ నుంచి ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

## లిక్కర్ స్కాంలో రోజుకో పిట్ట కథ'

-మొదటిపేజీ తరువాయి

ఏడాదిలోనే ఘోరంగా విఫలమైంది. ప్రజల తిరస్కరణకు గురైన కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతుంది. లిక్కర్ స్కాం పేరుతో ప్రజల దృష్టిని మరల్చాలని భావిస్తుంది. అడ్డగోలుగా కేసులు పెడుతున్నారు. స్కాం ఎక్కడో ఇప్పటికీ తెలియడం లేదు. లిక్కర్ స్కాం డబ్బులు గల్ఫ్ అంటారు.. ఆఫ్రికా అంటారు.. ఎన్నికల్లో ఖర్చు పెట్టారు అన్నారు. రోజూ ఏదో ఒక పిట్టకథ చెప్తున్నారు. లేని.. జరగని ఒక స్టోరీ చెప్పి అక్రమ కేసులు పెడుతున్నారు. లిక్కర్ స్కాం పేరుతో ఎల్లో మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కేసుల పేరు చెప్పు ఇచ్చిన హామీల నుంచి తప్పించుకుంటున్నారు. ప్రజల్లోకి వైఎస్ జగన్ వెళ్లకుండా అడ్డుకోవడానికి ఏదో ఒక డైవర్షన్ చేస్తున్నారు ఏపీలో ఒక %జుజవీ% ఇద్దరు %ఙజవీ% లు ఉన్నారు. ఇద్దరు %ఙజవీ%లలో ఒకరు డిప్యూటీ సీఎం అయితే, మరొకరు డీఫ్యాక్టో సీఎం. వీరు ప్రజా సమస్యల గురించి పట్టించుకోవడం లేదు. లిక్కర్ కేసులో అరెస్టులు ఎందుకు చేస్తున్నారు.. స్కాం ఎక్కడ జరిగిందో చెప్పాలి కదా. లిక్కర్ స్కాంలో అసలు దొంగ చంద్రబాబే. 2019-2024 మద్యం స్కాం జరగలేదు. 2014-2019 మధ్య జరిగింది అసలైన లిక్కర్ స్కాం. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి చంద్రబాబు గండి కొట్టారు.

లిక్కర్ స్కాంలో రోజుకో పిట్ట కథ చెప్తున్నారు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తెచ్చిన లిక్కర్ పాలసీలో ప్రభుత్వ ఆదాయం పెరిగింది. కూటమి ప్రభుత్వం తెచ్చిన లిక్కర్ పాలసీలో ప్రభుత్వ ఆదాయం పెరిగిందా?. లిక్కర్ డోర్ డెలివరీ చేసి బలవంతం తాగించడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. 11 కోట్లు సీజ్ చేశారు.. అవి ఎవరివి?. అతని స్టేట్మెంట్ ఏమైనా రికార్డ్ చేశారా?. కేసిరెడ్డి ఎన్నికల ముందు డబ్బు దాస్తే ఇంతకాలం అలాగే అక్కడే ఉంటుందా?. లిక్కర్ స్కాం జరగలేదు మిథున్ రెడ్డి ఎక్కడా ఇన్వాల్వ్ కాలేదు. నెల్లూరు ఏమైనా కంచుకోటా.. కంచె వేసి అడ్డుకోవడం ఏమిటి?. మెయిల్స్ చేసి అడ్డుకోవాల్సిన అవసరం మాకు లేదు. మీ మాదిరి దిగజారి వ్యవహరించాల్సిన అవసరం లేదు. చంద్రబాబు మేనేజ్ మెంట్ స్కిల్స్ ముందు మేం సరితూగం' అని కామెంట్స్ చేశారు.

## గుంటూరు జిల్లా అభివృద్ధిపై కేంద్రమంత్రి పెమ్మసాని స్పెషల్ ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

ప్రతి మూడు నాలుగు వారాలకు సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. శంకర్ విలాస్ బ్రిడ్జి పనులు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. శంకర్ విలాస్ బ్రిడ్జి పనుల్లో నష్టపోయిన 74 మందికి నష్టపరిహారం అందించామని గుర్తుచేశారు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్. ఎనిమిది నెలల్లో నంది వెలుగు బ్రిడ్జి పూర్తి చేస్తామని సంబంధిత పనుల కాంట్రాక్టర్ చెప్పారని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. సెప్టెంబర్‌లో ఇన్నర్ రింగ్ రోడ్డు థర్డ్ ఫేజ్ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. పీవీకే నాయుడు మార్కెట్ స్థానంలో రూపొందించిన డిజైన్ నచ్చలేదని చెప్పారు. ఆ డిజైన్ మార్చాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. గుంటూరు నగరంలో శానిటేషన్ బాగా ఇంప్రూవ్ అయిందని తెలిపారు. నగర సుందరీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టామని ఉద్ఘాటించారు. మూడు వంతెనల వద్ద నీరు నిల్వకుండా చేయాలంటే 200 ఆక్రమణలను తొలగించాల్సి ఉంటుందని చెప్పారు. దీర్ఘకాలిక ప్రక్రియలో భాగంగా ఆక్రమణలను తొలగిస్తామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

**బీసీల ఆత్మగౌరవం నిలబెట్టడానికే తమ ప్రభుత్వం పనిచేస్తోంది: ఎమ్మెల్యే ధూళిపాళ్ల**

ఏపీ అభివృద్ధికి విరాళం ప్రకటించిన దాతల సహకారం అభినందనీయమని తెలుగుదేశం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. బీసీల ఆత్మగౌరవం నిలబెట్టడానికే తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. ఈ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యను కేంద్ర మంత్రి పెమ్మసాని ద్వారా పరిష్కరించడం అభినందనీయమని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రశంసించారు.

## ఏపీలో కక్ష సాధింపు సంస్కృతి తెచ్చిందే జగన్

**అమరావతి:** జగన్‌పై భాజపా ఎంపీ సీఎం రమేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుది జగన్ లాంటి కక్ష సాధింపు వ్యక్తిత్వం కాదని అన్నారు. ఏపీలో కక్ష సాధింపు సంస్కృతి తెచ్చిందే జగన్ అని విమర్శించారు. వైకాపా కక్ష సాధింపు జాబితా పంపుతానని, జగన్ చదువుకోవాలని ఎద్దేవా చేశారు. "చంద్రబాబు సంయమనం వల్లే జగన్ ఇంకా రోడ్లపై తిరుగుతున్నారు. పెద్దిరెడ్డిపై సీఎంకు కక్షసాధింపు ఉంటే ఎప్పుడో చర్యలుండేవి. ఆయన కేవలం రాష్ట్రం మంచి కోసమే ఆలోచిస్తున్నారు. జగన్ రాకముందు రాష్ట్రంలో కక్షసాధింపులు లేవు. వైకాపా పాలనలో కూటమి నాయకులు, కార్యకర్తలను ఇబ్బంది పెట్టారు. చంద్రబాబు, పవన్‌ను బయటకు రాకుండా అడ్డుకున్నారు. వైకాపా నాయకులు స్వేచ్ఛగా తిరుగుతున్నారంటే సీఎం పిలుపే కారణం. వైకాపా హయాంలో జరిగిన ప్రతి అవినీతిపై సీఎం చంద్రబాబు విచారణ జరిపించాలి. రాష్ట్రంలో పోలీసు సిబ్బంది సరిపోకపోతే సీబీఐ, ఈడీ సహకారం కోరతాం. జగన్ అవినీతి కేసుల విచారణ వేగవంతానికి కృషి చేస్తాం. పులివెందుల జడ్పీటీసీ ఎన్నిక జరగబోతోంది. బీటెక్ రవి భార్య పోటీ చేస్తున్నారు.. తప్పకుండా ఆమె గెలుస్తారు. వైకాపా మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. రాష్ట్రం అభివృద్ధి చెందడం జగన్‌కు ఇష్టం లేదు. కేవలం ఆయన కుటుంబం అభివృద్ధి చెందితే చాలు" అని సీఎం రమేశ్ అన్నారు.

## నో బిజినెస్ అంటున్న వేమిరెడ్డి

**నెల్లూరు :** ఆయన నాన్ కాంట్రవర్సీ లీడర్. మంచి బిజినెస్ మెన్ కూడా. 2018 వరకూ ఆయనకు ఎలాంటి రాజకీయ వాసనలు లేవు. అందరి వారిగా ఉంటూ వచ్చిన వారు. కానీ ఆల్ ఆఫ్ సడెన్‌గా 2019లో వైసీపీ నుంచి ఎంపీ అయ్యారు. ఆ తర్వాత జగన్‌తో విబేధించి టీడీపీ గూటికి చేరి 2024లోనూ ఎంపీగా గెలిచారు. ఒకప్పుడు వైసీపీలో ఆయన ప్రత్యర్థులుగా ఉన్నవారు..ఇప్పుడు వేమిరెడ్డి టీడీపీ ఉండటంతో డైరెక్ట్ అటాక్‌కు దిగుతూ

# కాంబోడియా సైబర్ నేరగాళ్ల ముఠా అరెస్ట్










- రూ. 41.20 లక్షల నగదు, 08 సెల్ ఫోన్ లు, కారు, 20 ఏటిఎం కార్డ్స్, 15 సిమ్ కార్డ్స్ లు లు, స్వాధీనం
- ఐదుగురు సైబర్ నేరగాళ్ల ముఠా అరెస్ట్
- సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**అనంతపురం క్రైమ్ న్యూస్ అనంతపురం ఆగస్టు 1 :** కాంబోడియా దేశం నుంచి ఫేక్ యాప్ లు ఆపరేట్ చేస్తూసైబర్ నేరాలకు పాల్పడుతున్న ఒక ముఖ్యమైన మూట అనంతపురం జిల్లా పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ ప్రత్యేక చొరవ చూపి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సైబర్ నేరగాళ్లు ఆట కట్టించారు పెద్ద ఎత్తున నగదును స్వాధీనం చేసుకుని శభాష్ అనంత పోలీస్ అనిపించారు కాంబోడియా సైబర్ నేరగాళ్ల వివరాలను అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ అనంతపురం నగరంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారుకాంబోడియా దేశం నుండీ ఫేక్ యాప్ ల ఆపరేట్ ... డిల్లీ కేంద్రంగా ఫ్రాడ్ డబ్బును ఫేక్ అకౌంట్లలోకి బదలాయించిన గుట్టు రట్టు చేసిన అనంతపురం ఎస్పీ పి.జగదీష్ ఆధ్వర్యంలో పోలీసులు రాయదుర్గం మండలం వేపరాళ్లకు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ను నమ్మించి రూ.1,73,99,333/- లు సైబర్ మోసానికి పాల్పడిన వైనం. దేశ వ్యాప్తంగా క్రియేట్ చేసిన 13 ఫేక్ అకౌంట్లలోకి సదరు డబ్బు వెళ్లినట్లు దర్యాప్తులో వెల్లడి... కొనసాగుతోన్న సమగ్ర విచారణ డిల్లీ కేంద్రంగా ఫేక్ అకౌంట్ల ద్వారా పలు అకౌంట్లలోకి ఫ్రాడ్ చేసిన డబ్బు మార్పిడి ... క్రిప్టో కరెన్సీ ద్వారా దేశం దాటించేందుకు సిద్ధమైనట్లు పోలీసులకు సమాచారలి జిల్లా చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా సైబర్ నేరగాళ్ల ముఠాను అరెస్టు చేసి భారీగా నగదు, తదితరాలను సీజ్ చేసిన వివరాలను జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడించారు. అరెస్టు చేసిన సైబర్ నేరగాళ్ల ముఠా వివరాలు :భావనేష్ గోయల్‌ఏశ్యామ్ జి, వయసు 48 సం.లు, తిలక్ నగర్, వెస్ట్ ఢిల్లీధర్మేంద్ర సింగ్, వయసు 43 సం.లు, భైసకుర్ గ్రామము, BB నగర్, బులంధశాహర్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రముసాపిరెడ్డి కోదండరామ దుర్గసాయి ప్రసాద్, వయసు 32 సం.లు, SR నాయక్ నగర్, IDA జీడిమెట్ల, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రముకొంగతి కృష్ణ, వయస్సు 43 సం.లు, చందర్లపాడు మండల కేంద్రం, NTR జిల్లావడ్లమూడి ఫణికుమార్,వయస్సు 39 సం.,లు, చందర్లపాడు మండల కేంద్రం, NTR జిల్లావీరికి సహకరించిన వారిలో ఓ ప్రయివేట్ బ్యాంకు మేనేజర్ కూడా ఉన్నారు. త్వరలో అరెస్టు చేస్తాం అని జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు)

**- స్వాధీనం చేసుకున్నవి :**

రూ. 41.20 లక్షల నగదు, 08 సెల్ ఫోన్ లు, కారు, 20 ఏటిఎం కార్డ్స్, 15 సిమ్ కార్డ్స్, 05 బ్యాంక్ పాస్ బుక్కులు, 10 చెక్కు బుక్కులు, 02 wifi రూటర్స్ స్వాధీనం

**సాఫ్ట్ వేర్ ఇంజనీర్ నరసింహప్పుకు జరిగిన సైబర్ మోసం... నేపథ్యం :**

నరసింహప్ప..,తన ఫేస్ బుక్ అకౌంటులో ఇన్వెస్ట్మెంట్ టిప్స్ అంటూ తారాసపడిన పోస్టు కు ఆకర్షితుడై తద్వారా తెలీకుండానే సైబర్ నేరగాళ్లు క్రియేట్ చేసి కాంబోడియ దేశం నుండీ ఆపరేట్ చేస్తున్న వాట్సాప్ గ్రూపులో జాయిన్ అయ్యాడు అని జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు. సైబర్ నేరగాళ్లకు సంబంధించిన ఫేక్ యాప్ లైన VIP66 Bajaj Iinvestment మరియు K26 Zerodaha Market in sights లలో సైబర్ నేరగాళ్ల సూచనల మేరకు తొలుత రూ. 12 లక్షలు ఇన్వెస్ట్ చేశాడు. రోజుల వ్యవధిలోనే రూ. 5.50 లక్షలు లాభం వచ్చేటట్టు చూపించి ఆ డబ్బు మొత్తాన్ని విత్ డ్రా చేసుకునే విధంగా అవకాశం కల్పించి నమ్మించారు.

అనతి కాలంలోనే లక్షల్లో లాభం రావడంతో మరింత నమ్మకం పెరిగింది. దీంతోనే... ఈ ఏడాది ఏప్రిల్ 15 నుండీ మే14 వరకు నెల రోజుల వ్యవధిలోనే విడతల వారీగా రూ. 1,73,99,333/- లు ఇన్వెస్ట్ చేశాడు. ఇన్వెస్ట్మెంట్ మొత్తం మరియు వచ్చిన లాభం కలిపి సుమారు రూ. 3.40 కోట్లను విత్ డ్రా చేయాలనీ ప్రయత్నించగా ట్యాక్స్ మరియు బ్రోకరైజ్ కింద 40 శాతం డబ్బులు కడితేనే విత్ డ్రాకు అవకాశమిస్తామని సమాధానం రావడంతో అనుమానం కల్గి నరసింహప్ప అనంతపురం సైబర్ విభాగం పోలీసులను ఆశ్రయించాడు. సీరియస్ గా తీసుకుని ఛేదించాలని ఆదేశించిన జిల్లా ఎస్పీ... కేసు నమోదు... రంగంలోకి ప్రత్యేక పోలీసు బృందాలు. సాఫ్ట్ వేర్ ఇంజనీర్ వేపరాళ్ల నరసింహప్ప 18-06-25 న ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీసులు కేసు Cr.No.112/2025, U/s 318(4) BNS and Sec 66 (D) of IT Act నమోదు చేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు పర్యవేక్షణలో సి.ఐ లు జయనాయక్, వెంకటరమణ, షేక్ జాకీర్ , ఎస్సైలు నాగమధు, గుర్నాథరెడ్డిల ఆధ్వర్యంలో పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి.పోలీసు బృందాల దర్యాప్తులో కీలక విషయాలు... కాంబోడియా వేదికగా ఫేక్ యాప్ ల ఆపరేషన్ ప్రత్యేక పోలీసు బృందాల దర్యాప్తులో పలు కీలక విషయాలు వెల్లడయ్యాయి. సదరు ఫేక్ యాప్ లను కాంబోడియా దేశం నుండీ ఆపరేట్ చేస్తున్నట్లు గుర్తించారు. వీటిపైన దర్యాప్తు కొనసాగుతోంది

**ఫ్రాడ్ డబ్బంతా 13 ఫేక్ అకౌంట్లలోకి...**

సాఫ్ట్ వేర్ ఇంజనీర్ నరసింహప్ప వేసిన రూ.1,73,99,333/- లు విడతల వారీగా 13 అకౌంట్లలోకి వెళ్లినట్లు గుర్తించారు. ఈ మొత్తం 13 ఫేక్ అకౌంట్లు కూడా దేశంలోని పలు ప్రాంతాలలో క్రియేట్ చేసినవే... డిల్లీ, పూణే, సూరత్ , గుణ (మధ్యప్రదేశ్ ), పాట్నా, సమస్తీపూర్ & బీడ్ (బీహార్ ), నుపాడ (ఒడిస్సా), బెంగుళూరు, గుంటూరు, విజయవాడలలో ఫేక్ అకౌంట్లు చేసినట్లు ప్రాథమికంగా గుర్తించారు. వీటిపై దర్యాప్తు కొనసాగుతోంది. అని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు

**తీగ లాగితే డొంక కదలిన వైనం ...**

ఫేక్ అకౌంట్ల దర్యాప్తులో భాగంగా విచారణ చేపట్టిన పోలీసు బృందాలకు తీగలాగితే డొంక కదలిన చందంగా ఒక్కొక్కటి బయటపడుతూ ఉన్నాయి. విజయవాడ ఫేక్ అకౌంట్ ను లోతుగా విచారించారు. ఆ ప్రాంతంలో ఓ ప్రయివేట్ బ్యాంకు మేనేజర్ మరియు వడ్లముడి ఫణికుమార్ ల ద్వారా తెరిచిన అకౌంట్లకు సంబంధించిన బ్యాంకు పాసు బుక్కులు, తదితరాలను కొంగతి కృష్ణ ద్వారా సాపిరెడ్డి కోదండరామ దుర్గసాయి ప్రసాద్ సేకరించి డిల్లీలోని శ్యాంజీ, ధర్మేంద్ర సింగ్ లకు చేర్చారు. వీరు ...డిల్లీ కేంద్రంగా ఫేక్ అకౌంట్లలోని డబ్బులను ఇంటర్నెట్ బ్యాంకింగ్ యాక్సెస్ తో వివిధ అకౌంట్ల ద్వారా డబ్బును మార్పిడి చేశారు. సదరు డబ్బును తదుపరి క్రిప్టో కరెన్సీ ద్వారా దేశం దాటించేందుకు సిద్ధమైనట్లు పోలీసులకు సమాచారం ఉంది.

**ప్రశంస :** కాంబోడియా దేశం వేదికగా ఫేక్ యాప్ లు ఆపరేటింగ్ ... డిల్లీ కేంద్రంగా ఫ్రాడ్ మొత్తాలను ఫేక్ బ్యాంకు అకౌంట్లలోకి బదలాయిస్తూ తీవ్రమైన సైబర్ నేరాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్ల ముఠా గుట్టురట్టు చేసిన సి.ఐ లు జయనాయక్, వెంకటరమణ, షేక్ జాకీర్ , ఎస్సైలు నాగమధు, గుర్నాథరెడ్డీల ఆధ్వర్యంలో పోలీసు బృందాలను జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.

**ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ జగదీష్**

ప్రస్తుత పరిస్థితులలో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగించేందుకు కొత్త పద్ధతులను అనుసరిస్తున్నారని... తక్కువ సమయంలో అధిక లాభాలు ఇస్తామని ప్రలోభ పెట్టే మోసగాళ్లు, ప్రత్యేకంగా టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలను టార్గెట్ చేస్తున్న పెట్టుబడి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ గారు కోరారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా కొన్ని సూచనలు ప్రజలు పాటించాలని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు

# చంద్ర బాబే ఇంటి పెద్దకొడుకుగా అండలి

## -మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి: ఆగస్టు 01 :**ప్రతి పేద మొహంలో చిరునవ్వులు చిందించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ లో శుక్రవారం వితంతువులకు మంజూరైన 68 నూతన పింఛన్లను 2,72,000 లబ్ధిదారులకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా నగదను అందజేశారు. గత కొన్ని ఏళ్లుగా భర్తను కోల్పోయి ఒంటరిగా ఉంటున్న వితంతు మహిళలను ఆదుకోవాలని సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఆగస్టు ఒకటి నుంచి అందించి వారిలో ఆత్మస్థైర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతి పేదవాడి కుటుంబానికి చంద్రబాబు పెద్ద కొడుకుగా అండగా ఉంటారని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని 77 సచివాలయ పరిధిలో నూతనంగా 678 పెన్షన్లు మంజూరయ్యాయని వీటికి రూ.2,71,4000 లు లబ్ధిదారులకు గ్రామ సచివాలయ ఉద్యోగులు స్థానిక ప్రజాప్రతినిధులు స్థానిక కూటమి పార్టీల కార్యకర్తలు ద్వారా వీటిని అందజేసినట్లు తెలిపారు. అంతే కాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతినెల 41 77 1 మంది పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మంజూరు చేసి సుమారు రూ.18, 78,00500 ల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పింఛన్ నగదును అందజేస్తున్నట్లు మాజీ మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి నెల ఒకటో తారీఖున 65 లక్షల కుటుంబాలకు 5000 కోట్లకు పైగా పింఛన్ల ద్వారా పేద కుటుంబాలకు నగదును దేశంలో ఇంత భారీ స్థాయిలో నగదు సూర్యాస్తమయం లోపు పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో 8700 కోట్లు తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి వారి తల్లి ఖాతాలో రూ. 15000 రూపాయలు జమ చేస్తోందని తెలిపారు. రైతులను ఆదుకునేందుకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పంట పెట్టుబడి సాయం కింద ఎన్నికల ముందు టిడిపి ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం రూ.20,000 లు అందించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో తొలివిడుతగా శనివారం రూ.7000 రూపాయలు రైతులకు ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ , సచివాలయ ఉద్యోగులు , స్థానిక ప్రజా ప్రతినిధులు పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ లో భాగంగా నూతనంగా మంజూరు అయిన వితంతు పెన్షన్లను అందచేసిన మంత్రి నిమ్మల, మాజీ మంత్రి యనమల, ఎమ్మెల్యేలు చినరాజప్ప, గోరంట్ల, నల్లమిల్లి,వేగుళ్ళ,కూటమి నేతలు.

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 01:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం దుప్పలపూడిలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు కార్యక్రమంలో భాగంగా నూతనంగా మంజూరు అయిన అనపర్తి నియోజకవర్గం సంబంధించి 600 వితంతు పెన్షన్లను పెన్షన్ దారులకు అందచేసిన జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బచ్చయ్య చౌదరి,నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,వేగుళ్ళ జోగేశ్వరరావు, రూడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, అనపర్తి నియోజకవర్గం టిడిపి పరిశీలకులు ఆకుల రామకృష్ణ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ,అనపర్తి మండల, దుప్పలపూడి గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.





## అర్హులందరికీ పింఛన్లు పంపిణీ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ళ...**



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు01:** అర్హులందరికీ ఫించన్లు అందిచటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర అంచనాల కమిటి చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని 10, 11, 12, 18 వార్డులలో స్థానిక నాయకులతో కలసి ఫించన్లు పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం సుపరిపాలన అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. పెరిగిన పెన్షన్లతో అవ్వాతాతలకు కష్టాలు దూరం అయ్యాయని చెప్పారు. ఇచ్చినమాట ప్రకారం ఏడాదిలోనే ప్రజలందరకీ సంక్షేమం ఇస్తున్నారని పేర్కొన్నారు. భర్త చనిపోయిన మహిళలకు స్పౌస్ పించన్లు అందించిన ఘనత చంద్రబాబుదే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, మల్లిపూడి గణేష్, వాదా ప్రసాదరావు, కొవ్వాడ అప్పన్నబాబు, శెట్టి రవి, సంకు మాధవి దేవి, సంకు యజ్ఞేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ టి.వి.రంగారావు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## టీటీడీకి రూ.25 లక్షలు విరాళం



**అంకుశం న్యూస్ తిరుమల ఆగస్టు 1:** హైదరాబాద్ కు చెందిన పి.శ్రీకాంత్ అనే భక్తుడు శుక్రవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.25 లక్షలు విరాళంగా అందించారు. చెక్కును టీటీడీ జేఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు.

## ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా

**-కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన యువకిషోరాలు**










**రాప్తాడు, అంకుశం న్యూస్ ఆగస్టు 1:** తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుపెట్టుకుని భవిష్యత్తు లక్ష్యాన్ని నిర్దేశించుకుని బీటెక్ పూర్తి చేసిన ముగ్గురు యువకులు ప్రభుత్వ కొలువులు సాధించారు. రాప్తాడు గ్రామానికి చెందిన బొగ్గుల రమణమ్మ, రామ్మోహన్ లు కూలి పనులు చేసుకునేవారు. వీరి కుమారుడు దేవేంద్ర ప్రసాద్, వ్యవసాయ పనులు చేసుకునే చిట్రా లక్ష్మయ్య, లక్ష్మీదేవి కుమారుడు చిట్రా రామ్మోహన్, గంగలకుంట గ్రామానికి చెందిన పోలా గోపాల్, ఈశ్వరమ్మల కుమారుడు పోలా రవీంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ముగ్గురు యువకులు ప్రిలిమ్స్ లో క్వాలిఫై అయ్యి ఈవెంట్స్ లో ప్రతిభ చాటి మెయిన్స్ ఫలితాల్లో ఉద్యోగాలు సాధించారు. దేవేంద్ర ప్రసాద్ 2018లో ఏపీఎస్పీ కానిస్టేబుల్, తెలంగాణలో సివిల్ కానిస్టేబుల్ పోస్టు వచ్చినా కూడా ఎస్సై ఉద్యోగమే లక్ష్యంగా చేసుకుని ఆన్లైన్ శిక్షణ తీసుకుని ప్రిపరేషన్ సాగించాడు. చిన్నాన్నలు ప్రభాకర్, రమేష్ ఇద్దరూ పాఠశాలల్లో పీడీలుగా పనిచేస్తుండగా సురేష్ హోంగార్డుగా పనిచేసేవాడు. అన్న హిమతేజ ఇప్పటికే ఒరిస్సాలో సిఆర్పిఎఫ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. వీరిని ఆదర్శంగా తీసుకున్న దేవేంద్ర కానిస్టేబుల్ ఫలితాల్లో 200 మార్కులకు 143 మార్కులు సాధించి జిల్లాలో 32వ ర్యాంకు సాధించాడు. చిట్రా రామ్మోహన్ 2018 నుంచి ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతూనే ఆన్లైన్ కోచింగ్ తీసుకుని 155 మార్కులు సాధించి జిల్లాలో నాలుగవ ర్యాంకు సాధించాడు. పోలా రవీంద్ర 136 మార్కులతో 95 ర్యాంకు సాధించి సివిల్ కానిస్టేబుల్ పోస్టుకు ఎంపికయ్యాడు.

2018 నుండి ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగం కోసం కాకినాడ హెచ్‌ఐపి ఇన్స్టిట్యూట్లో శిక్షణ తీసుకున్నాడు. ఎస్కేయూ పరిధిలో అద్దెకు గది తీసుకుని ప్రిపరేషన్ సాగిస్తూనే శ్యామ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రతి వారం మాక్ టెస్టులు రాసేవాడు. మెయిన్స్ లో ఉద్యోగం సాధించాడు. ముగ్గురు యువకులు భవిష్యత్తులో ఎస్సై ఉద్యోగం సాధించడమే లక్ష్యమన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకుని చదువుకునే యువకులు ప్రభుత్వ కొలువులు సాధించాలని గ్రామస్తులు, స్నేహితులు అభినందించి ఆకాంక్షించారు.

## సుపరిపాలన తొలి అడుగు 100శాతం పూర్తి

- 101010 నివాసాల వద్దకు నేరుగా వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించిన టిడిపి నాయకులు
- పార్లమెంట్ లో మొదటి స్థానంలో నిలిచిన అనంతపురం నియోజకవర్గం
- పార్టీ శ్రేణులను అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్




**అనంతపురం ఆగస్టు 1:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమం అనంతపురం అర్బన్ నియోకవర్గంలో వందశాతం పూర్తైంది. అనంతపురం పార్లమెంట్ లోనే అర్బన్ నియోజకవర్గం తొలి స్థానంలో నిలిచింది. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు నియోజకవర్గంలో ఒక లక్షా వెయ్యి పది 101010 ఇళ్ల వద్దకు టీడీపీ నాయకులు కార్యకర్తలు నేరుగా వెళ్లారు. ఆ ఇంటి సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వివరించి రిజిస్ట్రేషన్ కూడా చేశారు. ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరిని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేయడానికి కష్టపడిన క్లస్టర్, యూనిట్, డివిజన్, బూత్ ఇన్ ఛార్జ్ లను, అనుబంధ కమిటీల నాయకులను, కుటుంబ సాధికార సారథులు, టిడిపి నాయకులు, కార్యకర్తలను అభినందించారు. నెల రోజుల పాటు నాయకులంతా తనతో పాటు ప్రజల మధ్యనే ఉండి..ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఆనందంగా ఉందన్నారు. వైసీపీ నాయకుల విషప్రచారాన్ని, కుట్రలను ఎదుర్కొంటూ టిడిపి శ్రేణులు ముందుకు కదిలారన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభం రోజు చెప్పిన విధంగా అనంతపురం పార్లమెంట్ లో మనం అగ్రస్థానంలో నిలిపాన్నారు. ఏడాది పాలన పై అన్ని చోట్ల మనకు మంచి స్పందన వచ్చిందని.. అదే సమయంలో కొన్ని సమస్యలు కూడా ప్రజలు చెప్పారన్నారు. వీటి పరిష్కారానికి నాతో పాటు టిడిపి నాయకులంతా కృషి చేద్దామన్నారు. ప్రజలకు మనం మరింత మంచి చేసేలా రాబోయే రోజుల్లో కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో మనకు ఓట్లు వేశారని.. వారికి మనం బాధ్యతగా ఉండాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు...

# ప్రకాష్ కి నిద్రలో కూడా పరిటాల రవినే గుర్తుకొస్తున్నారు





**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 1:** మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి పరిటాల రవి అనే పేరు నిద్రలో కూడా గుర్తుకొచ్చి ఉలిక్కిపడి లేస్తున్నారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని పాపంపేటలో ఆమె ఇవాళ ఉదయం పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. స్థానిక రామాలయం వీధిలో ఇంటింటికి వెళుతూ లబ్ధిదారులను నేరుగా కలిసి పాత పెన్షన్లతో పాటు కొత్తగా మంజూరైన పింఛన్లు అందజేశారు. ప్రతినెల 1వ తేదీ సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకు వచ్చి పింఛన్లు అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ఒకటవ తేదీ ఇంటి తలుపుతట్టి ఇస్తున్న ప్రభుత్వం ఇది అని అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి నెల 42 వేల మందికి సుమారు 19 కోట్ల రూపాయలతో పింఛన్లు ఇస్తున్నట్టు చెప్పారు. ఇప్పుడు కొత్తగా 631 పింఛన్లు మంజూరయ్యాయని.. వీటికి అదనంగా 25 లక్షల 20 వేలు రూపాయలు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. పింఛన్లు అందుకుంటున్న వారి కళ్లలో ఆనందం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. చంద్రబాబు తమ పెద్ద కొడుకులా ఆదుకుంటున్నారని లబ్ధిదారులు చెబుతున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి రెండు రోజుల క్రితం చేసిన వ్యాఖ్యల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. ఆయన ఏ సమావేశం నిర్వహించిన పరిటాల రవి పేరు లేకుండా ఉండదన్నారు. ప్రకాష్ రెడ్డి సోదరులకు పరిటాల రవి నిద్రలో కూడా గుర్తుకొచ్చి వణుకు పుట్టిస్తున్నారన్నారు. ఆయన చనిపోయి 20ఏళ్లు అయినా వారికి ఆ భయం పోలేదన్నారు. ఐదేళ్లపాటు నియోజకవర్గంలో యధేచ్ఛగా, దోపిడీలు, దౌర్జన్యాలు చేసిన తోపు సోదరులు ఇప్పుడు కనిపించకుండా పోయారన్నారు. చిన్న కేసు నమోదైతేనే పారిపోయే ప్రకాష్ రెడ్డి... నెలకు ఒకసారి వచ్చి కార్యకర్తలను రెచ్చగొట్టి వెళ్తున్నారన్నారు. ఐదేళ్లలో మీరు చేసిన దౌర్జన్యాలు ఏంటో ప్రజలందరికీ తెలుసునన్నారు. పరిటాల రవి హత్యలు చేశారని నిత్యం ప్రచారం చేసే నువ్వు.. గత ఐదేళ్లలో అధికారం ఉండి కూడా ఎందుకు విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చలేదని నిలదీశారు. గతంలో కార్ బాంబు పెట్టి 45 మందిని పొట్టన పెట్టుకున్న దుర్మార్గులు మీరు అంటూ మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబును బాయిలో దూకమనడం కాదని... జగన్ రెడ్డి నీరు లేని బావిలో పడ్డా ఆయన చేసిన పాపాలు పోవన్నారు. నువ్వు కూడా సూట్ కేస్ సిద్ధం చేసుకోవాలని.. త్వరలోనే జైలు బాట తప్పదని పరిటాల సునీత హెచ్చరించారు....

# దేశవ్యాప్తంగా 725 ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానాలు -ఏపీకి రూ.1.8 కోట్లు విడుదల

**- కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రిఅర్జున్ రామ్ మేఘవాల్ వెల్లడి**

**- ఫాస్ట్ ట్రాక్ కోర్టుల పై కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖను ప్రశ్నించిన ఎంపీ కేశినేని శివనాథ్**




**అంకుశం న్యూస్ విజయవాడ ఆగస్టు 1:** దేశవ్యాప్తంగా అత్యాచారాలు, పోక్సో చట్టం కింద నమోదైన కేసులను వేగంగా పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టులు (FTSCs) ఇప్పటివరకు లక్షలాది కేసులను పరిష్కరించాయి. దేశ వ్యాప్తంగా ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానాలు 725 కోర్టులు వున్నాయి. వీటిలో 392 ప్రత్యేక పోక్సో కోర్టులు ఉన్నాయి. ఇప్పటివరకు ఈ ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానాల్లో 5.38 లక్షలకుపైగా కేసులు దాఖలవగా, 3.34 లక్షలకుపైగా కేసులు పరిష్కారమైనట్లు శుక్రవారం లోక్ సభలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అడిగిన ప్రశ్నకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, సాంస్కృతిక శాఖ సహాయ శాఖ, న్యాయశాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) అర్జున్ రామ్ మేఘవాల్ వెల్లడి లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు

కేంద్ర ప్రాయోజిత పథకంగా అమలవుతున్న ఈ పథకాన్ని 31 మార్చి 2026 వరకు కొనసాగుతుందని, దేశవ్యాప్తంగా 790 కోర్టులు ఏర్పాటు చేయాలని లక్ష్యం తో రూ.1952.23 కోట్లు ఖర్చు చేయనున్నట్లు, ఇందులో రూ. 1207.24 కోట్లు కేంద్ర భాగంగా నిర్భయ నిధి నుంచి వెచ్చించనున్నట్లు కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ వెల్లడించారు.

ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టులు (FTSCs) ఆంధ్రప్రదేశ్‌లో 16 వున్నాయని, 2019 నుండి ఇప్పటివరకు ఏపీకి రూ.1.8 కోట్లు మాత్రమే విడుదల చేసినట్లు వివరించారు.దేశవ్యాప్తంగా 2019 నుండి ఇప్పటివరకు రూ.1034.55 కోట్లు విడుదల చేసింది. ఇక ఏపీలో ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టులు పోక్సో కేసులు పరిష్కరించడానికి సగటున 257 రోజులు సమయం పట్టిందన్నారు. మౌలిక వసతుల పెంపు కోసం కేంద్రం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. 2014లో దేశ వ్యాప్తంగా 15,818 కోర్టు హాల్లు ఉండగా, ప్రస్తుతం అవి 22,372కి, నివాస యూనిట్లు 19,851కి పెరిగాయి. అదనంగా 3,128 కోర్టు హాల్లు, 2,772 నివాస యూనిట్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. .

## టిడిపి పార్టీ వ్యవస్థాపకులు ఎన్ టి ఆర్, వ్యవస్థాపక సభ్యులు, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి విగ్రహ ఆవిష్కరణ చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు,కూటమి నేతలు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు01:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం దుప్పలపూడిలో నల్లమిల్లి మూలారెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సభ్యులు, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి ఆవిష్కరణ చేసిన జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు,మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బచ్చయ్య చౌదరి,నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,వేగుళ్ళ జోగేశ్వరరావు, రూడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, అనపర్తి నియోజకవర్గం టిడిపి పరిశీలకులు ఆకుల రామకృష్ణ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ,అనపర్తి మండల, కార్యకర్తలు, తెలుగు మహిళలు, దుప్పలపూడి సహా గ్రామ కూటమి నాయకులు,కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణకు పాల్పడేవారిపై కేసులు నమోదు చేయండి



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి, ఆగస్టు 01:** లింగ నిష్పత్తిలో అసమానతలను తొలగించి.. సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధ్యక్షత న పిసిపీఎన్డిటీ (గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షల నిర్మూలన) పై..జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ... బాలల లింగ నిష్పతిని గమనిస్తే.. బాలురతో పోలిస్తే బాలికల శాతం చాలా తక్కువగా ఉందన్నారు. ఈ అసమానతను తొలగించి.. సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలన్నారు. స్కానింగ్ సెంటర్లలోను, ఆస్పత్రుల్లోనూ లింగ నిర్ధారణ, భ్రూన హత్యలు చేయడం.. ఆడ పిల్ల వద్దంటూ.. కుటుంబంలో ఎవరైనా వేధింపులకు గురి చేస్తుంటే పూర్తి ఆధారాలతో తెలియచేయాలన్నారు. లింగ నిర్ధారణకు పాల్పడే స్కానింగ్ సెంటర్లు, వైద్యులపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి.. కఠిన శిక్షను అమలు చేయాలన్నారు. స్కాన్ సెంటర్లు, నర్సింగ్ హోములు, ప్రైవేట్ ఆసుపత్రులపై నిరంతర తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, పిసిపీఎన్డిటీ చట్టం ప్రకారం ప్రతి స్కాన్ సెంటర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని, ప్రతి స్కానింగ్‌కు సంబంధించి పూర్తి డాక్యుమెంటేషన్ ఉండాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ డా. ఎస్. ఫిరోజా బేగం, మహిళ డిఎస్పీ ఆదినారాయణ, ఐ సి డి ఎస్ పిడి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తాతమూలారెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా మనవడు మనోజ్ సేవాకార్యక్రమాలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 01:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సభ్యులు,మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ నల్లమిల్లి మూలారెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా అనపర్తిలో తేతలి రామారెడ్డి మంగయమ్మ చారిటీస్ వారి మహిళల వృధాశ్రమం లో వృద్దులకు పండ్లు అందించిన యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి.

## బి.ఎస్ ఎన్ ఎల్ - సరికొత్త ఫ్రీడమ్ ప్లాన్ కేవలం రూపాయికే



**అంకుశం న్యూస్ గుంటూరు, ఆగస్టు 1:** బి.యస్.యన్.యల్ సరికొత్త ఫ్రీడం ప్లాన్, కేవలం రూ.1 తో 30 రోజుల వ్యాలిడిటి, అపరిమిత కాలింగ్, రోజుకి 2 జిబి డేటా, రోజుకు 100 మెసేజిలు మరియు ఉచిత సిం కార్డు ఇవ్వబడుతుందని, ఎం.యన్.పి. వినియోగదారులకు కూడా ఈ ఆఫర్ వర్తిస్తుందని, కావున అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని భారత్ సంచార్ నిగం లిమిటెడ్ (బి.యస్.యన్.యల్) గుంటూరు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ శ్రీ సప్పరపు శ్రీధర్ ఒక ప్రకటన లో తెలియచేశారు. సిమ్ కార్డు కావలసిన వారు దగ్గర లోని బి.యస్.యన్.యల్ సేవా కేంద్రాన్ని సంప్రదించవలసినదిగా కోరారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి అభిషేకంలో పాల్గొన్న దారపనేని, రాయవరపు, పెండ్యాల



**కనిగిరి ఆగస్టు 1 అంకుశం న్యూస్:** నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం శ్రీ తిరుపతి, తిరుమల వెంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో రెండవ శ్రావణ శుక్రవారం, నారసింహ వ్రతం సందర్భాన్ని పురస్కరించుకొని రాయవరపు వెంకటరత్నం, లక్ష్మీదేవి దంపతులు వారి మనవడు శివాన్ష్ జన్మదినం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామికి అభిషేకం జరిపించారు. ఈ అభిషేకం కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, దేవస్థానం ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ దంపతులు పాల్గొని స్వామివారి అభిషేకం కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అభిషేకం కార్యక్రమంలో కాకొల్లు వారి పల్లె గ్రామస్తులు, కాకొల్లు గణేశ్వర రావు, గడిపూటి మురళి, దుగ్గినేని రామయ్య, శింగమనేని రవి దంపతులు, కాకొల్లు అంకయ్య దంపతులు, రాయవరపు వెంగమ్మ, వరమ్మ కాకొల్లు విజయ, పువ్వాడి జయమ్మ, శారద, మన్నెం విశ్వనాథ్, వేమూరి సురేష్ దంపతులు, దుగ్గినేని విజయ, శ్యామల, పులివర్తి శ్రీ లక్ష్మీ నారాయణమ్మ, మిరియం సుబ్బరాయుడు (ఎమ్మెస్సార్ చౌదరి) గురువయ్య, మట్లే రాహుల్ యాదవ్, యర సింగ్ రాయడు స్వామివారి అభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిత్యవసర సరకుల పంపిణీ సక్రమంగా చేపట్టాలి

- : ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ





**అంకుశం న్యూస్ అనంతపురం, ఆగస్టు 01 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోరేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరకుల పంపిణీ సక్రమంగా చేపట్టాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని నవోదయ కాలనీలో ఉన్న ప్రభుత్వ చౌకధాన్యపు దుకాణంలో నిత్యవసర సరకుల పంపిణీని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరకుల పంపిణీ పకడ్బందీగా చేపట్టాలని, కార్డుదారులకు నాణ్యమైన బియ్యం అందించాలన్నారు. రేషన్ షాపుల ముందు పట్టికలో ధరల వివరాలను రాయాలని, స్టాక్ ను ప్రదర్శించాలని ఆదేశించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమకు తెలియజేయాలని కార్డుదారులకు సూచించారు. బియ్యం సక్రమంగా పంపిణీ చేస్తున్నారా అంటూ ఆరా తీశారు. మీ కుటుంబంలో ఎంతమంది ఉన్నారు ఎన్ని కేజీల బియ్యం వస్తుంది, తదితర వివరాలను కార్డుదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్డుదారులు మాట్లాడుతూ తమకు రేషన్ షాపుల ద్వారా పప్పును అందజేయాలని కోరారు. ప్రభుత్వం నుంచి వచ్చిన తర్వాత పంపిణీ చేస్తామని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరికుమార్, విఆర్ఓ రామాంజనేయులు, డీలర్, కార్డుదారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.